పోరుమామిళ్లలో చెట్టుకు చీరకొంగుతో ఉరి వేసుకుని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



తగ్గేదే లే..

- హామీలు అమలు చేసేవరకు.. పోరాటమే
- ఎన్నిరోజులైనా కొనసాగిస్తాం
- ప్రభుత్వం గద్దె దిగి రావాల్సిందే
- కబడీ ఆడుతూ అంగన్వాడీలు
- అర్ధనగ్న ప్రదర్శనతో మున్సిపల్ కార్మికుల నిరసన



కడపలో రూరల్ కార్యాలయం ఎదుట కబడ్డీ ఆడి వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

(కడప - ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష నేత హోదాలో జగన్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ సమ్మెను విరమించేది లేదంటూ అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు తెగేసి చెబుతున్నారు. జీతం పెంచుతావా, లేకుంటే నిత్యావసర ఇతర వస్తువుల ధరలు 2019 నాటి ధరకు తగ్గించాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. సాక్షాత్తు సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయకుండా.. జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తారా అంటూ మండిపడుతున్నారు.

అంగన్వాడీ కార్మికుల సమ్మె ఆదివారానికి 20వ రోజుకు చేరుకుంది. వారి డిమాండ్ పట్ల ప్రభుత్వం నుంచి స్పందన లేకపోయినా సరే అదే పోరాట పటిమను కనబరుస్తూ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. ఆదివారం రూరల్ కార్యాలయం ఎదుట కబడ్డీ ఆడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పోరుమామిళ్లలో చెట్టుకు ఉరి వేసుకుని నిరసన తెలిపారు. బద్వేలులో సమ్మెకు టీడీపీ నేత పార్థసారధిరెడ్డి సంఘీభావం ప్రకటించారు. సమస్యలు పరిష్కరించాలంటూ కొండాపురంలో గోవుకు వినతి పత్రం అందించారు. చాపాడులో అంగన్వాడీలు సమ్మె చేశారు. జమ్మలమడుగులో అంగన్వాడీ కార్యకర్తలకు టీడీపీ ఇన్‌చార్జ్ భూపేష్‌రెడ్డి సంఘీభావం ప్రకటించారు. మైదుకూరులో కబడ్డీ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఇక మున్సిపల్ కార్మికులు కడప కార్పొరేషన్ వద్ద మోకాళ్లపై నిలబడి అర్ధనగ్న ప్రదర్శన చేశారు. బద్వేలులో పారిశుధ్య పనులకు శానిటరీ ఇన్స్పెక్టరు లక్ష్మీనారాయణ ప్రైవేటు సిబ్బందిని తీసుకురాగా కార్మికులు అడ్డుపడ్డారు. పట్టణంలో అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. జమ్మలమడుగులో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు.



కడప కార్పొరేషన్ ఎదుట మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ఎన్నికల వేళ.. జగన్నాటకం!

- జగనన్న ఇళ్లకు బంఫర్ ఆఫర్
- ఇంటి స్లాబ్ పడితే చాలు..
- ఇంటి లోపల మీ ఇష్టం అంటూ.. లబ్ధిదారునిపై భారం
- ఒత్తిడిలో అధికార యంత్రాంగం మల్లగుల్లాలు



పూతలు కూడా లేకుండా పూర్తయిన ఇంటికి జగనన్న బోర్డు

కడప (కలెక్టరేట్), డిసెంబరు 31: జగనన్న ఇంటి లబ్ధిదారులకు బంఫర్ ఆఫర్ ప్రకటించారు. ఇళ్లంతా పూర్తిగా నిర్మించాల్సిన పని లేదు. కేవలం ఇంటికి స్లాబ్ వేసి, చుట్టు పక్కల గోడలుపెట్టి, డోర్ బిగిస్తే చాలు.. మీ ఇంటి నిర్మాణం పూర్తి అయినట్లే. ఇంటి లోపల మీయిష్టం. మీ స్థోమతను బట్టి పాలీస్ బండలు వేసుకుంటారో, గ్రానైట్ వేసుకుంటారో... మేము జోక్యం చేసుకోం, ఒత్తిళ్లు పెంచం... కేవలం ఇళ్లు పూర్తయినట్లు జగనన్న బోర్డు పెట్టి క్లీన్ చిట్ ఇస్తాం అంటూ అధికార యంత్రాంగం విన్నూత్నంగా ప్రచారం చేపట్టింది. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఏదో రకంగా పేదలకు ఇళ్లు కట్టించి గంపగుత్తగా ఓట్లు దండు కునేందుకు, వింత ధోరణికి దిగడంతో లబ్ధిదారులు అయోమయంలో పడ్డారు. అధికారుల మాత్రం టార్గెట్ రీచ్ అయ్యేందుకు నానా తంటాలు పడుతున్నారు. అధికారుల టార్గెట్ కోసం తాము అప్పుల పాలు కావాలా.. ఇదే మి జగన్నాటకం అంటూ ప్రభుత్వ తీరును లబ్ధిదారులు దుయ్యపడుతున్నారు.

చతికిల పడ్డ సిబ్బంది

నవరత్నాలలో భాగంగా పేదల ఇళ్లు కట్టించే విషయంలో ప్రభుత్వ ఆర్భాట ప్రచారాలు పేదలకు ఆశలు రేకిత్తించాయి. బాడుగు ఇళ్లలో బతుకు భారమవుతున్న వేళ.. ఇంటి కలను జగనన్న నేరవేర్చుతారని సంభరపడ్డారు. అనుకున్నట్లుగానే జిల్లాలో వందలాది ఎకరాల భూమి కొనుగోలు చేశారు. ఎకరా భూమి రూ.5 లక్షలకు విలువ మించని భూములకు రూ.35లక్షల వరకు అనుయాయులకు అడగకుండానే అధికారపార్టీ నేతలు దోచి పెట్టారనే విమర్శలున్నాయి. ఇందులో అధికారుల హస్తం కూడా ఉందనేది నగ్న సత్యం. అయితే జిల్లాలో దాదాపు 900లకు పైగా జగనన్న హౌసింగ్ లే అవుట్లు వేసినప్పటికీ పట్టణ ప్రాంతాల్లో సెంటు స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర సెంటు స్థలం మాత్రమే కేటాయించడంతో పేదల నుంచి, ప్రతిపక్షాల వరకు వ్యతిరేకత వ్యక్తమైంది. ఇవేమి లెక్కచేయక జగనన్న కాలనీల విషయంలో చాలీచాలనీ స్థలాలిచ్చి పేదలపై ప్రభుత్వ కపట ప్రేమ బట్టబయలు చేశారు. జిల్లాలో పేదలకు 1 లక్ష 128 మందికి స్థలాలు, ఇళ్లు మంజూరు చేశారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ యంత్రాంగం నుంచి జిల్లా అధికారుల వరకు రేయింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా లబ్ధిదారులపై ఒత్తిళ్లు పెంచారు. కానీ ఇళ నిర్మాణాలు పేదలకు ఆర్థికభారంగా మారడంతో వారిని మెప్పించి ఇళ్లు నిర్మించే విషయంలో క్షేత్రస్థాయి నుంచి జిల్లా అధికారుల వరకు చతికిల పడ్డారనే చెప్పవచ్చు. నాలుగున్నరేళ్ల కాలంలో కేవలం 30 వేల ఇళ్లు పూర్తి చేయడం అధికార యంత్రాంగానికి కత్తిమీద సాములా మారిందనే చెప్పవచ్చు.

ఫిబ్రవరికి 24వేల ఇళ్ల నిర్మాణాలు లక్ష్యం

నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో లబ్ధిదారులకు 1 లక్షా 128 ఇళ్లకు గాను 30 వేల ఇళ్ల నిర్మాణాలు చేయడం గగనమైంది. మళ్లీ ఇపుడు ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కేవలం జనవరి, ఫిబ్రవరి రెండు నెలల కాలంలో మరో 24 వేల గృహాలు టార్గెట్ విధించడంపై అధికారుల్లో అసంతృప్తి రేగుతుంది. నాలుగున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం నుంచి సకాలంలో బిల్లుల చెల్లింపులు లేక ఇళ్ల నిర్మాణాలను చక్కబెట్ట లేకపోయారు. టార్గెట్ రీచ్ కాని అధికారులు వారం వారం సమావేశాల్లో కలెక్టర్, జేసీల చీవాట్లు, చీత్కారాలు తిన్నారు. అంతే కాకుండా గృహ నిర్మాణాల టార్గెట్ విషయంలో తహశీల్దార్లను బాధ్యులు చేయడం జీర్ణించుకోలేక పోయారు. ఉదయం నిద్ర లేచింది మొదలు టెలికాన్ఫరెన్స్ సాయంత్రానికి రోజు వారీగా నివేదికలు, వారంలో రెండుసార్లు తగ్గకుండా అధికారుల సమీక్షలతో విసిగి వేసారారు.. గతంలో ఉన్న జాయింట్ కలెక్టర్ పెట్టే ఒత్తిళ్లు తట్టుకోలేక ఎదురు తిరిగిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ లబ్ధిదారుని మెప్పించి ఇళ్లు కట్టించే విషయంలో అధికార యంత్రాంగానికి ఎన్నికల వేళ తిప్పలు తప్పేటట్లు లేదు.

మాట తప్పిన ముఖ్యమంత్రి

ఎన్నికల హామీల్లో పేదల ఇంటి కల నెరవేర్చుతాను. ఇంటి నిర్మాణానికి నయ్యా పైసా భారం మోపను. పూర్తిగా నిర్మించి ఇంటి తాళం చేతికిస్తానని... ఎన్నికల హామీల్లో నవరత్నాల్లో ఒక రత్నం జగనన్న ఇళ్లు అంటూ ఆర్భాట ప్రచారంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఊదరగొట్టాడు. తీరా అధికారం చేతికి రాగానే మాట తప్పాడు. కేంద్రం ఇచ్చే రూ.1.80 లక్షలతోనే ఇళ్లు కట్టు కోవాలంటూ మెలిక పెట్టడంతో లబ్ధిదారుడు ఇళ్ల నిర్మాణాలపై ఆసక్తి చూపలేదు. ఒక ఇళ్లు కడితే సుమారు రూ.5,6 లక్షలకు తక్కువ కాదనే విషయాన్ని అధికారులే ధ్రువీకరిస్తున్నారు. ఇక కేంద్రం పేదల ఇళ్ల నిర్మాణాలకు ఒక్కో లబ్ధిదారునికి ఇచ్చిన రూ.1.80 లక్షలే తప్ప, ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాలకు మరో రూ.30 వేలు రుణం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా లేకపోవడంతో ఇళ్ల నిర్మాణాలు పేదలకు ఆర్థిక భారమై గుదిబండగా మారాయి. ఊరి శివారు ప్రాంతాల్లో సెంటు, ఒకటిన్నర సెంట్లలో ఇళ్లేమిటంటూ, అంతదూరం పోయి లక్షలు పెట్టి ఇళ్లు కట్టేందుకు పేదలు ముందుకు రాలేదు. ఏదో ఒక విధంగా పేదలను నయానో భయానో ఒప్పించి, లేక కొంత ఊరట కల్గించేలా మినహాయింపులతో ఇళ్ల నిర్మాణాలు పూర్తికి మల్లగుల్లాలు పడుతున్నారు.

పేదలకు కొంత ఊరటే..

ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతో ఇళ్లు కట్టడం పేదలకు కొంత భారమే. ఇళ్లు కట్టే విషయంలో ప్రతి ఒక్కరికీ ఆశలు ఉంటాయి. అందుకే ప్రభుత్వం ఇచ్చిన రూ.2.10 లక్షల్లో చుట్టు గోడలు పెట్టి, స్లాబ్ వేసి డోర్ పెడితే చాలు జగనన్న గృహ నిర్మాణ పథకంలో పూర్తయినట్లుగా క్లీన్ చిట్ ఇవ్వనున్నాం. ఇంటి లోపల ఫ్లోర్, కిచెన్, ఇతరత్రా స్థోమత ఉన్నపుడే లబ్ధిదారులకు పూర్తి చేసుకోవచ్చు.

- కృష్ణయ్య, జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం : తులసిరెడ్డి

వేంపల్లె, డిసెంబరు 31: వచ్చే ఎన్నికల్లో అటు కేంద్రం, ఇటురాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ రాష్ట్రమీడియా చైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వేంపల్లెలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని విధాలా వైఫల్యం చెందిందన్నారు. రూ.115లక్షలు అప్పుచేసి దేశాన్ని అప్పుల భారత్ చేసిందన్నారు. నౌకా, విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు కారుచౌకగా అమ్మేస్తోందన్నారు. పెట్రో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. పార్లమెంటును కాపాడలేని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని ఏం కాపాడుతుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఇవ్వకుండా బీజేపీ తీరని ద్రోహం చేసిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందన్నారు. ఎనిమిది లక్షలకోట్ల రూపాయల అప్పు చేసిందన్నారు. రాష్ట్రం మద్యాంధ్రప్రదేశ్‌గా, అవినీతి ఆంధ్రప్రదేశ్‌గా, అరాచక, డ్రగ్స్, గంజాయి, బూతుల ఆంధ్రప్రదేశ్‌గా తయారైందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. మీడియా సమావేశంలో సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, అమర్, బద్రి,రాఘవయ్య తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

పాడి అభివృద్ధే ధ్యేయం



రైతులకు కేక్ తినిపిస్తున్న ఏడీ వరప్రసాద్

చిట్వేలి, డిసెంబరు 31: మండలంలో పాడి అభివృద్ధే ధ్యేయంగా మొదటి ప్రాధాన్యం ఇస్తూ పశుపరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చిట్వేలి ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ కె.డి.వరప్రసాద్ తెలియజేశారు. గోపాలమిత్ర వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఆదివారం కె.కె.వడ్డిపల్లె పాడి రైతులు నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకల్లో ఏ.డి.వరప్రసాద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పాడి అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. అవసరమైన రైతులందరికీ పశు కిసాన్ క్రెడిట్ కార్డులు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2024లో పిరుదులు, ఎలికపాముల నివారణకు చర్యలు చేపట్టామన్నారు. గాలికుంటు వ్యాధి నివారణకు 2024 జనవరి 2 నుంచి జాతీయ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఏ.డి.వరప్రసాద్ తెలిపారు. మండల ఆదర్శపాడి రైతు పెంచలయ్య, పాలకేంద్రం శంకరయ్యలు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీఈఓ నాయక్, గోపాలమిత్రలు శివప్రసాద్, నరసింహులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత ప్రాంతాల్లో పర్యటించిన నాగోతు



పులపత్తూరులో ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న నాగోతు రమేశ్‌నాయుడు

రాజంపేట, డిసెంబరు 31: అన్నమయ్య ప్రాజెక్టు ముంపు బాధిత ప్రాంతాలైన పులపత్తూరు, తొగూరుపేట, మందపల్లె రామచంద్రాపురం ప్రాంతాల్లో బీజేపీ నేత నాగోతు రమేశ్‌నాయుడు ఆదివారం పర్యటించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి వారి సాదక బాధలు అడిగి తెలుసుకున్నారు. వారి కోసం ఏర్పాటు చేస్తున్న ఇంటి నిర్మాణాలను, సంబంధిత కాలనీలను పరిశీలించారు. అక్కడ ఇళ్ల పూర్తి కాకపోవడం, ఇళ్ల, రోడ్ల ఇతర సమస్యలను పరిష్కరించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మేటలను తొలగించి వ్యవసాయ భూములను రైతులకు ఇవ్వడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య డ్యాం తెగిపోయి రెండేళ్లు దాటినా ఇంత వరకు వారి సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రమత్తునుంచి మేల్కొని వారి సమస్యలను పరిష్కరించి ఇళ్లు కట్టించి ఇవ్వాలని, రైతులకు భూములు అప్పగించాలని ఆయన కోరారు.

కన్నతల్లిని నడిరోడ్డుపై వదిలిన ప్రబుద్ధుడు

అక్కున చేర్చుకున్న వివేకానంద ఆశ్రమం



వృద్ధురాలిని తీసుకెళుతున్న ఆశ్రమ వాసులు

పోరుమామిళ్ల, డిసెంబరు 31: నవమాసాలు మోసి కని పెంచి ప్రయోజకుడిని చేస్తే ఆ తల్లిని వృద్ధాప్యంలో నడిరోడ్డుపై వదిలి వెళ్లాడు ఓ ప్రబుద్ధుడు. రంగసముద్రం వద్ద ఇటీవల 76 ఏళ్ల వయసు గల ధనలక్ష్మి అనే వృద్ధురాలిని కనకనకొడుకే రోడ్డుపై వదిలివేశాడు. ఆమెకు శరీరమంతా గాయాలే. ఆ తల్లి గాయాలపైన పురుగులు స్వైర విహారం చేస్తున్నాయి. ఊరి బయట చలిగాలిలో పాతబస్టాప్‌లో వణుకుతూ బిక్కుబిక్కుమంటూ ఉండిపోయింది. అవ్వ దీనస్థితిని గమనించిన స్థానికులు వివేకానంద ఆశ్రమం వ్యవస్థాపకులకు అందించారు. విషయం తెలుసుకున్న వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామక్రిష్ణారెడ్డి, రామతులసి ఆమెను ఆప్యాయంగా పలకరించగా తన సొంతూరు వేంపల్లె మండలమని, కుమారుడు బాగా స్థిరపడ్డాడని, కానీ నన్ను పట్టించుకోకుండా వదలేశాడని కన్నీళ్ల పర్యంతమైంది. దీంతో ఆ వృద్ధురాలిని తీసుకెళ్లి తమ సేవాశ్రమంలో చేర్పించారు.

ప్రజలకు సీఎం జగన్ భారమయ్యాడు

● వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారు : బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్ రాజేష్‌రెడ్డి

జమ్మలమడుగు, డిసెంబరు 31: రాష్ట్రంలో ప్రజలకు సీఎం జగన్ పూర్తిగా భారం అయ్యాడని ఆ దిశగా ప్రజలు త్వరలో వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపేందుకు సిద్ధమయ్యారని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ సి.రాజేష్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆదివారం జమ్మలమడుగు బీజేపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్ తొందరగా ఇంటికిపోతే రాష్ట్రం అన్నివిధాలా బాగుపడుతుందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం చేసినట్లుగా ప్రకటనలు చేస్తుండడం వలన నియోజకవర్గంలో వికసిత భారత్‌లో భాగంగా సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించారన్నారు. ఆ సమావేశాల్లో అధికారులే బీజేపీ అందిస్తున్న నిధుల గురించి తెలియజేశారన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డికి సీబీఐ అంటే ఎందుకు భయపడుతున్నాడో వారు వచ్చేసరికి ఏదో ఒకసాకు చూపుతూ పారిపోతున్నాడన్నారు. ఆయనకు ఆఫీసు తెలియకపోతే తానైనా సీబీఐ కార్యాలయాన్ని చూపుతామన్నారు. ముఖ్యమంత్రి గోరంత ఇచ్చి కొండంత ప్రజల నుంచి దోపిడీ చేస్తున్నారన్నారు. ధరలు పెంచడం తప్ప ప్రజలకు ఏమి చేశారన్నారు. ముఖ్యమంత్రి ఇటీవల జిల్లాలో పర్యటించి అభివృద్ధి విషయంలో కానీ, నిధులు ప్రకటించకుండా నిరుద్యోగులు ఎదురుచూసే స్టీల్ ప్లాంట్ గురించి చెప్పకుండా వెళ్లిపోయారన్నారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలు, నిరుద్యోగులు సీఎంను నమ్మి మోసపోయారన్నారు. జగన్ ఉత్తిత్తి హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రజలను మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, బీజేపీ నేతలు కొండయ్య, గురుశేఖర్‌రెడ్డి, మహమ్మద్ రఫి, ఓబుళరెడ్డి, లక్ష్మీనారాయణ, మల్లేశ్వరి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను బాగుచేయలేని సీఎం ఎలా కాపాడతారు

గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నా కోడూరు-తిరుపతి రోడ్డు పట్టించుకోని వైనం
రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని డిమాండ్



రైల్వేకోడూరు-తిరుపతి ప్రధానదారిలో దెబ్బతిన్న రోడ్డుపై మాట్లాడుతున్న గ్రామస్థులు

రైల్వేకోడూరు, డిసెంబరు 31: రోడ్లను బాగుచేయని ముఖ్యమంత్రి ప్రజలను ఎలా కాపాడతార ని, రైల్వేకోడూరు-తిరుపతి ప్రధానదారిలో గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడంలేదని రాష్ట్ర టీడీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన రైల్వేకోడూరు-తిరుపతి ప్రధానదారిని పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ నిత్యం తిరుపతి నుంచి రైల్వేకోడూరుకు ప్రజాప్రతినిధి తిరుగుతున్నా రోడ్లను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. ప్రస్తుతం గుంతలు పడి రోడ్డుపై మట్టి పోశారన్నారు. మట్టి ఎండిపోయి దుమ్మలేస్తోందన్నారు. యధావిధిగా గుంతలు ఉన్నాయన్నారు. గుంతల్లో ప్రయాణం చేయడం తో ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని తెలిపా రు. మెడ, వెన్ను నొప్పులు వస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో చాలా మంది క్షతగాత్రులుగా మిగిలిపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకుని రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు.

వైభవంగా ఆదిశంకరాచార్యుల విగ్రహ జలాధివాసం



ఆదిశంకరాచార్యుల విగ్రహాన్ని జలాధివాసం చేస్తున్న బ్రాహ్మణులు

రైల్వేకోడూరు, డిసెంబరు 31: రైల్వేకోడూరు పంచాయతీ పరిధిలోని కొత్తకోడూరులో ఆదివారం ఆదిశంకరాచార్యుల విగ్రహ జలాధివాసం నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదిశంకరాచార్యుల మఠం నిర్మిస్తున్నారు. వేదపండితులు, అర్చకులు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు చిందుకూరు నరసింహశర్మ మాట్లాడుతూ ఫిబ్రవరి 12, 13, 14 తేదీల్లో విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పురిచర్ల ప్రసాద్, రాయిపెద్ది సతీష్, మధురభారతం సుబ్రహ్మణ్యం, పిడతల రామ్మోహన్, ప్రదీప్, నరసింహశర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విఫలం చేసే ప్రయత్నాలు విరమించుకోవాలి

పారిశుధ్య కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రొద్దుటూరు,డిసెంబరు 31: ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా సమ్మెను కుట్రపూరితంగా దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం తగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్ హెచ్చరించారు. ఆదివారం మునిసిపల్ కార్యాలయం వద్ద కనీస వేతనాలు 26వేలకు పెంచాలని కోరుతూ వారం రోజులుగా మున్సిపల్ కార్మికులు చేస్నున్నారు.ఆదివారం మోకాళ్ళపై నిలబడి అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చంటి,కార్యదర్శి సాల్మన్ గుర్రమ్మ సీతమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఆడుతూ... పాడుతూ....

20వ రోజు ఆటలతో అంగన్వాడీల నిరసన ● అంగన్వాడీల ఆట, పాటల నిరసన ● టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి మద్దతు





మైదుకూరులో జగన్ మాస్క్‌తో కబడ్డీ ఆడుతున్న అంగన్వాడీలు - బద్వేలులో మాట్లాడుతున్న పేర్ల పార్థసారధిరెడ్డి

జమ్మలమడుగు, డిసెంబరు31: అంగన్వాడీలు ఆడుతూ పాడుతూ నిరసలను వ్యక్తం చేశారు. జమ్మలమడుగులో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల నిరసనలకు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్ రెడ్డి సంపూర్ణ మద్దతు పలికారు. జమ్మలమడుగు ఐసీడీఎస్ కార్యాలయం ఎదురుగా చేస్తున్న అంగన్వాడీల సమ్మెకు 20వ రోజు ఆయన సందర్శించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రమణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, రాయల్‌కిరణ్, సీపీఐ నాయకులు ప్రసాద్, సీఐటీయూ నాయకులు విజయ్, దాసు, నాగలక్ష్మి, నరసమ్మ, రామలక్ష్మి, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చాపాడులో....

చాపాడు, డిసెంబరు 31: తహసీల్దారు కార్యాలయం ఎదురుగా అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సీఎం జగన్ వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

గోవుకు వినతిపత్రం ఇచ్చి....

కొండాపురం, డిసెంబరు 31: మండల అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు ఆదివారం కొండాపురంలో తమ సమస్యలను గోవుకు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు తారాదేవి, జ్యోతి, పద్మ, శివపార్వతి, విజయలక్ష్మి, రామతులసి, స్వర్ణకుమారి, వెంకట సుబ్బమ్మ, వరలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

బద్వేలు రూరల్, డిసెంబరు 31: జగన్ పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకుని విశ్వసనీయత చూపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్ల పార్థసారధిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీడీపీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, గోపవరం మండల వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనరు ఖదీరయ్య, అంగన్వాడీ నాయకురాళ్లు హుసేనమ్మ, కళావతి, సుభాషిణి, సత్యవతి, రాధమ్మ పాల్గొన్నారు.

కబడ్డీ కూతల్లో జగన్ పాటలు మాటలు

మైదుకూరు, డిసెంబరు 31: పనికి సమాన వేతనం కావాలంటూ అంగన్వాడీలు కబడ్డీ కూతల తో ఆటలాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు వినూత్నంగా మైదుకూరులో నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు రోజూ తమదైన శైలిలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

పోరుమామిళ్లలో....

పోరుమామిళ్ల, డిసెంబరు 31: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యం లో తహసీల్దారు కార్యాలయం ఎదుటచేస్తున్న సమ్మె ఆదివారం కొనసాగింది. అంగన్వాడీలు చెట్టుకు ఉరి వేసుకుని నిరసన తెలిపారు. కార్య క్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్ , ప్రాజెక్టు కార్యదర్శి మేరీ, జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ, లక్ష్మీదేవి స్వాతి, ప్రభావతి, జమాలమ్మ, సుహాసిని, వినోదాదేవి, దస్తగిరమ్మ జ్యోతమ్మ, రేణుక పాల్గొన్నారు.



జమ్మలమడుగు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలకు మద్దతుగా మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి

చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

కొండాపురం, డిశంబరు 31: మండలంలో ఇటీవల రెండు చోట్ల జరిగిన చోరీ కేసులో పోలీసులు ఆదివారం ఇద్దరిని అరెస్టు చేశారు. కొండాపురం ఆర్‌అండ్‌బీ బంగళా వద్ద ఫర్నీచర్, సామగ్రి కొండాపురంలో బుజ్జికి చెందిన టిప్పర్ల బ్యాటరీలు, జాకీలు చోరీకి గురయ్యాయి. ఈ నేపథ్యంలో మండలంలోని ఓబన్నపేటకు చెందిన హరీష్‌కుమార్, విజయకుమార్ వీటిని దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. వీరిని అరెస్టు చేసి వారి నుంచి సామగ్రి మొత్తాన్ని రికవరీ చేసి, వీరిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్‌ఐ యోగీంద్ర తెలిపారు. తెలిపారు.

జువైనల్ హోంకు ఇద్దరి తరలింపు

చాపాడు, డిసెంబరు 31: దేవుని కడప వద్ద వాటర్‌గండికి చెందిన ఇద్దరిని ఆదివారం జువైనల్ హోంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. విశ్వనాధపురం వద్ద ఉన్న అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో 13న బుధవారం హుండీలోని డబ్బు చోరీకి గురవగా వీరిని అరె స్టు చేసినట్లు తెలిపారు. పల్లవోలు వద్ద ఉన్న అంకాళమ్మ గుడి వద్ద గతనెల 30న శనివారం వీరు ఉండగా అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి ఒక పల్సర్ మోటారుసైకిల్, రూ.లక్ష నగదు, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులను మైదుకూరు కోర్టులో హాజరుపరచగా కోర్టు వారు వారికి రిమాండ్ విధించగా కడప జువైనల్ హోంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సీపీఐ (ఎంఎల్)లో మహిళల చేరిక

రాయచోటిటౌన్, డిసెంబరు31: మున్సిపాలిటీ పరిధిలో రెండు వార్డులకు సంబంధించిన పలువురు మహిళలు ఆదివారం సీపీఐ (ఎంఎల్)లో చేరారు. అన్నమయ్య జిల్లా నేత మావులూరి విశ్వనాధ్ సమక్షంలో రమణమ్మ, మల్లమ్మ, సుజాత, రాణి, సావిత్రి, లక్ష్మి, పలువురు మహిళలు పార్టీలో చేరారు. దేశవ్యాప్తంగా సీపీఐ ఎంఎల్ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భవిష్యత్తులో లిబరేషన్ పార్టీ ప్రజా సమస్యల పరిస్కారంలో ప్రజలకు అండగా ఉంటుందన్నారు.

మహిళల చైతన్యం కోసమే నారీశక్తి సమ్మేళనం

గాలివీడు, డిసెంబరు 31: మహిళల చైతన్యం కోసమే నారీశక్తి సమ్మేళనం నిర్వహించామని బీజేపీ మీడియా జిల్లా అధికార ప్రతినిధి యర్నాగు భాస్కర్‌రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు గొట్లమిట్ట శ్రీనివాసులరెడ్డి, సంస్థ మహిళా ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి తిరుచానూరులో జరిగిన నారీశక్తి సమ్మేళనానికి గాలివీడు నుంచి సుమారు 45 మంది మహిళలు తరలివెళ్లారు. వారు మాట్లాడుతూ తిరుచానూరులో ఆదివారం జరిగిన నారీ శక్తి సమ్మేళనంలో గాలివీడు నుంచి పాల్గొన్న మహిళలు ఆదర్శంగా నిలుస్తారన్నారు. భారతదేశ, భారతీయ స్త్రీ ఖ్యాతి దేదీప్యమానంగా వెలుగొందిందన్నారు. కార్యక్రమంలో మధుమతి, కవిత, యాదగిరి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవు: ఎస్ఐ

చెన్నూరు, డిసెంబరు 31 :కొత్త సంవత్సరమని ఆదివారం రాత్రి ఎవరైనా మద్యం సేవించి అల్లర్లకు పాల్పడినా, రోడ్లపై గొడవ చేసినా, త్రిబుల్ రైడింగ్ చేసినా చర్యలు తప్పవని ఎస్ఐ చిన్న పెద్దయ్య హెచ్చరించారు. చెన్నూరు కొత్తరోడ్డు ప్రాంతంలో అటు పాతబస్టాండు ప్రాంతంలో తిరుగుతూ యువకులను హెచ్చరించారు. ప్రజల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించినా, కొత్త సంవత్సరమని అల్లర్లు చేసినా వారిపై చర్యలు తప్పవన్నారు. రాత్రివేళ 10గంటలు దాటగానే రోడ్లపై మద్యం చేసి కనిపించినా సహించేదిలేన్నారు.

3న టెంకాయల వేలం

సీకేదిన్నె, డిసెంబరు 31: గంగమ్మ దేవస్థానంలో జనవరి 3వ తేదీన ఉదయం 11 గంటలకు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో టెంకాయల బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ సురేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. చింతకొమ్మదిన్నె మండలం కొత్తపేట సమీపంలో వెలసిన గంగమ్మ దేవస్థానంలో టెంకాయలు విక్రయించుకునేందుకు వేలం రూ.50 వేలు, తల నీలాలకు రూ.50 వేలు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. పూర్తి వివరాలకు 8328596440 నంబరుకు సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

పెద్దతిప్పసముద్రం డిసెంబర్ 31 : ప్రమాదవ శాత్తు ఇన్నోవా కారు బోల్తా పడి ఐదుగురికి గాయాలైన సంఘటన పీటీఎం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు అందించిన సమాచారం మేరకు అనంతపురం జిల్లా తనకల్లు మండలం చీకటిమానుపల్లెకు చెందిన కొందరు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసు పత్రిలో చికిత్స నిమిత్తం చీకటిమానుపల్లె గ్రామం నుంచి ఆదివారం ఉదయం బయలేదేరి వెళ్లి అక్కడ చికిత్స చేయించుకుని తిరుగు ప్రయాణంలో సొన్నువారిపల్లె క్రాస్ మలుపు వద్దకు కారు రాగానే ముందు చక్రం పంచరై బోల్తా పడింది. దీంతో అందులో ప్రయా ణిస్తున్న ఐదుమందికి గాయాలయ్యాయి. వారిలో ఆదినారాయణ రెడ్డి (60), స్నేహా(31), కాంతమ్మ(40), ఈశ్వరరెడ్డి(50), శ్యామలమ్మ(45)లు స్వల్పంగా గాయపడ్డారు. అక్కడున్న స్థానికులు గమనించి 108కు సమాచారం అందించి గాయపడిన వారిని హుటాహుటిన బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో డ్రైవర్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న జంబుగానిపల్లె వాసులు

పెద్దతిప్పసముద్రం డిసెంబరు 31: టి.సదుం పంచాయతీ జంబుగానిపల్లె సమీపంలో పాపాఘ్నీ నదిలో అక్రమంగా ఇసుకను తోడేస్తుండడంతో ఆదివారం జంబుగానిపల్లె వాసులు అడ్డుకుని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులతో మాట్లాడారు. రెవెన్యూ అధికారులు మాత్రం అక్కడికి రాకపోవడంతో గ్రామస్థులు మాట్లాడుతూ ఇసుకను తరలిస్తే వాహనాలను అడ్డుకుంటామంటూ తెగేసి చెప్పారు. జంబుగానిపల్లె వాసులు ఈ నెల 25న ఇసుకను తరలించకుండా అడ్డుకుని నిరసన చేశారు. పోలీసులు వచ్చి ఇసుకను తోలకుండా కంపెనీ యాజమానులతో మాట్లాడి సర్దుబాటు చేసి ఐదు రోజులు మిన్నకుండి పోయారు. కాగా ఆదివారం మళ్లీ ఇసుకను తోడేస్తుండడంతో గ్రామస్థులు అడ్డుకున్నారు.

కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

ములకలచెరువు, డిసెంబరు 31: ములకలచెరువు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలోని పెద్దతిప్పసముద్రం మండలంలో ఆదివారం దాడులు నిర్వహించి కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మల్లిక తెలిపారు. బి.కొత్తకోట - టి.సదుం రోడ్డులోని కాపుపల్లె క్రాస్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని వదిలి పరారైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనంలోని 40 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చంద్రబాబు సీఎం అయితేనే అభివృద్ధి

● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి


బాబు ష్యూరిటీ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, మాధవీరెడ్డి తదితరులు

కడప (ఎడ్యుకేషన్), డిసెంబరు 31: చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని, అలాగే రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్.మాధవీరెడ్డి, జనసేన జిల్లా కన్వీనరు సుంకర శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం 4వ డివిజన్ బుడ్డాయపల్లె సాయికాలేజీ మెయిన్ రోడ్డు నుంచి టీడీపీ నాయకులు యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అరాచకాలు, కబ్జాలు ఎక్కువయ్యాయని, వీటిని నియంత్రించాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, ఆవుల వెంకటేశ్, ప్రసాద్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న అధ్యాపక ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలి


మాట్లాడుతున్న గంగా సురేష్

కడప (ఎడ్యుకేషన్), డిసెంబరు 31 : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులన్నీ భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సహాయకరార్యదర్శి గంగాసురేష్ డిమాండ్ చేశారు .ఆదివారం కడప నగరం రారా గ్రంథాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్. డిగ్రీకళాశాలల అధ్యాపక ఉద్యోగాలకు కేవలం జూనియర్ లెక్చరర్లు 47, డిగ్రీలెక్చరర్ల పోస్టులు 240 భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. సీఎం జగన్ పిల్లలకు ఇచ్చే ఆస్తి ఏదైనా ఉందంటే అది కేవలం చదువు మాత్రమేనని చెబుతున్నారు కళాశాల లో అధ్యాపక ఉద్యోగాలు భర్తీ చేయడం లేదన్నారు. ఇంటర్, డిఈక్రళాశాలలో ఒప్పంద అధ్యాపకులు ఉన్నా అధ్యాపకుల కొరత ఉందన్నారు. తక్షణం రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దస్తగిరి, నాయకులు శివనాగేంద్ర, నాగార్జున, చైతన్య, రాజేష్ పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి: డీఎస్పీ


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ఎండీ షరీఫ్

కడప (క్రైం), డిసెంబరు 31: న్యూ ఇయర్ 2024 వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలని కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ పేర్కొన్నారు. ఆదివారం తమ కార్యాలయంలో నిర్వహించిన పోలీసు అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన సీఐలు, ఎస్ఐలకు దిశ నిర్దేశం చేశారు. కడప నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రధానంగా యువత, మైనర్లు తమ మోటారు వాహనాలతో శబ్దకాలుష్య చేస్తూ బైక్ రేసులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏడురోడ్ల కూడలి, వన్ టౌన్ సర్కిల్, పాతబస్టాండు, కడప కోటిరెడ్డిసర్కిల్, ఆర్టీసీ బస్టాండు సర్కిల్, వైజంక్షన్, అప్సర, కృష్ణ, మహవీర్, రిమ్స్, ఐటీఐ సర్కిళ్ల నుంచి రాయచోటి రోడ్డు సర్కిల్ వరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనరు డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఓవర్‌స్పీడ్, ట్రిపుల్ రైడింగ్‌లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో కడప వన్‌టౌన్ సీఐ సి.భాస్కర్‌రెడ్డి, టూటౌన్ సీఐ తబ్‌రీజ్, చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి, కడప రిమ్స్ సీఐ రామచంద్ర, కడప రూరల్ సీఐ శంకర్‌నాయక్, ఎస్ఐలు రవికుమార్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంగా ముందుకెళదాం


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఈడిగ గౌడ సంక్షేమ సంఘం నేతలు

పులివెందుల టౌన్, డిసెంబరు 31: గౌడ సంఘం ఆధ్వర్యంలో అందరం ఐకమత్యంగా ముందుకెళ్దామని ఆ సంఘం అధ్యక్షుడు కొండయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని మిట్టమల్లేశ్వరస్వామి కల్యాణ మండపంలో నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈడిగ సంక్షేమ సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరూ తోడ్పడాలన్నారు. ఈడిగ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి సంబంధించి త్వరలోనే సభ్యులతో చర్చిస్తామన్నారు. ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, గౌరవాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, పెద్ద రమణ,చిన్నరమణ, ఆర్.మురళి, కండక్టర్ మధు, కళ్యాణి,ఉమాదేవి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరు

● అర్ధనగ్న ప్రదర్శనలో మున్సిపల్ కార్మిక సంఘం నేతలు

కడప (ఎడ్యుకేషన్), డిసెంబరు 31: బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు సుంకర రవి పేర్కొన్నారు. కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పి నట్టేట ముంచిన ప్రభుత్వం వారి బట్టలూడదీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మున్సిపల్ కార్మికులు పాత మున్సిపల్ కార్యాలయం, కార్పొరేషన్ ఎదుట నిరసన తెలిపారు. ఆరవ రోజు అర్ధనగ్నంగా నిరసన చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ సమ్మె మొదలై ఆరు రోజులు అవుతున్నా ఈ ప్రభుత్వం చలనం లేకుండా పోయిందన్నారు. బాధ్యత కలిగిన మంత్రి ఆదిమూలపు సురేష్ నీరు గార్చే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో సీఐటీయూ సంఘం మాత్రమే సమ్మె చేస్తుందనడం, అధికార వర్గం నుంచి బెదిరింపులకు పాల్పడడం, పోలీసులను మోహరింపజేయడం, ఇలాంటి చర్యలతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. బెదిరింపులకు పాల్పడినా భయపడేది లేదన్నారు.

తిరుమల పాదయాత్రకు సంఘీభావం


పాదయాత్రకు సంఘీభావంగా వెంటనడుస్తున్న టీడీపీ నేతలు

వేంపల్లె, డిసెంబరు 31: పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సతీమణి కాంబల్లె మాజీ సర్పంచు భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో తిరుమలకు కాలినడకన పయనమయ్యారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనేతలంపుతో పాదయాత్ర చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని నందిపల్లె గ్రామ ప్రజలు ఆమెకు సంఘీభావం తెలిపారు. ఇడుపులపాయలో టీడీపీ నాయకులు పోతిరెడ్డి శివ, భానుకిరణ్, చెంద్రాయుడు తదితరులు సంఘీభావం తెలిపి పాదయాత్రలో వెంట నడిచారు.

ముగ్గుల పోటీలకు స్పందన


ముగ్గుల పోటీల విజేతలతో నిర్వాహకులు

కడప (కల్చరల్) డిశంబర్ 31. రానున్న సంక్రాంతి పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకుని అంతరించిపోతున్న గ్రామీణ క్రీడలకు పూర్వ వైభవం తీసుకురావాలనే ధ్యేయంతో రెడ్డి సేవాసమితి(కడప) ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శివశివాని హైస్కూల్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలలో పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో ప్రథమ విజేతగా ఎం. సుభాషిణి, (అక్కాయపల్లె) ద్వితీయ విజేతగా జి. విజయశాంతి (దేవునికడప) తృతీయ విజేతగా వి. ఉమామహేశ్వరి (నాగాయపల్లె) నిలిచారు. కార్యక్రమంలో సమితి నాయకులు చంద్ర ఓబుల్ రెడ్డి, నాగిరెడ్డి, లెక్కల కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలునాటి సంరక్షించాలి

వేంపల్లె, డిసెంబరు 31: ప్రతి ఒక్కరు మొక్కలునాటి వాటిని సంరక్షించాలని ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్త తెలియజేశారు. ఆదివారం ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో మెటలర్జికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ వద్ద జాతీయసేవా సమితి వలంటీర్లు మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రమేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూధన, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం


నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ చాంద్‌బాషా

వేంపల్లె, డిసెంబరు 31: భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేయాలని పలువురు సూచించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన క్యాలెండర్‌ను సీఐ చాంద్‌బాషా, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రవికుమార్‌రెడ్డి తదితరులతో ఆదివారం ఆవిష్కరింపజేశారు. ఈ సదర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

3న పింఛన్ల పంపిణీ

మైదుకూరు, డిసెంబరు 31 : లబ్ధిదారులకు ప్రతి నెలా 1వ తేదీ ఇచ్చే పింఛన్లు జనవరి 3వ తేదీన పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనరు రంగస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల నుంచి ప్రభుత్వం 3వేలు ఇవ్వనుందని, 3వ తేదీ స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



ఉన్నాయంతే..

- జగన్ పాలనలో.. కార్పొరేషన్లు నిర్వీర్యం
- నిరుద్యోగులకు రుణాలు ఇవ్వక నిరుపయోగంగా..

మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏటా జనవరి 1న జాబ్‌క్యాలెండరు విడుదల చేస్తామని ప్రతిపక్ష నేత హోదాలో జగన్ నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. ఖాళీ ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తానని... కేవలం సచివాలయ ఉద్యోగులను భర్తీ చేసి ఉద్యోగాలు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటూ పోతున్నారు. కనీసం ఉద్యోగాలు లేని నిరుద్యోగులకు గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చేవారు. అయితే జగన్ వాటన్నింటికీ మంగళం పాడేశారు.

(కడప-ఆంధ్రజ్యోతి): నాలుగేళ్లక్రితం నిరుద్యోగులకు రుణాలు ఇచ్చేందుకు సందడిగా ఉండే కార్పొరేషన్లు నేడు నిరుపయోగంగా ఉన్నాయి. ఉన్నాయంటే ఉన్నాయన్న చందంగా తయారయ్యాయి. ఒక విధంగా చెప్పాలంటే కార్పొరేషన్లను జగన్ నిరుపయోగం చేశారని నిరుద్యోగ యువత మండిపడుతోంది. డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు చంద్రబాబు హయాం లో రూ.3వేలు నిరుద్యోగ భృతి అందేది. దాన్ని అటకెక్కించారు. ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి యేటా నిరుద్యోగులకు ఉపాధి కోసం వ్యక్తిగతంతో పాటు గ్రూపు రుణాలు ఇచ్చేవారు. ఇందులో 50 శాతం సబ్సిడీ ఉంటుంది. అంటే లక్ష రూపాయల యూనిట్‌కు రూ.50వేలు ప్రభుత్వ సబ్సిడీ అందిస్తే మిగతా సొమ్ము బ్యాంకు ద్వారా రుణం ఇప్పించేవారు. ఆ సొమ్ముతో ఏదొకటి ఉపాధికి అంగడి పెట్టుకునేవారు. బ్యాంకులో తీసుకున్న రుణాన్ని కంతుల వారీగా చెల్లించేవారు. ఇది గత ప్రభుత్వాల హయాం నుంచి అమలవుతుంది. ఏటా దరఖాస్తులు తీసుకుని రుణాలు ఇచ్చేవారు. చంద్రబాబు హయాంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ ద్వారా రూ.లక్ష మొదలుకుని రూ.15లక్షల వరకు రుణాలు ఇచ్చేవారు. వాటితో స్థానికంగానే దుకాణాలు, జిరాక్స్, వెల్డింగ్ ఇతరత్రా ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేవారు. యూనిట్ కాస్ట్ మేరకు సబ్సిడీతో రునాలు ఇచ్చేవారు. ఇక ఎస్సీ ఎస్టీలకైతే ఇన్నోవా కార్లను అందించారు. కులవృత్తి వారికి ఆధునిక పనిముట్లు అందించారు.

- 2016-17 ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా 2148 యూనిట్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1592, ఎస్టీ ద్వారా 135, కాపు కార్పొరేషన్ ద్వారా 1846 యూనిట్లు కేటాయించింది. ఇందుకుగాను బీసీ కార్పొరేషన్‌కు రూ.35 కోట్లు, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.20.59 కోట్లు, ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.1.70 కోట్లు, కాపు కార్పొరేషన్‌కు 18.65 కోట్లను సబ్సిడీగా కేటాయించింది. ఇంతే మొత్తాన్ని బ్యాంకు రుణం ఇచ్చేది. రూ.2లక్షలు రుణం తీసుకుంటే లక్ష ప్రభుత్వ సబ్సిడీ ఇస్తే మిగతా లక్ష బ్యాంకు ఇచ్చేది.
- 2018-19 ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు సర్కారు బడుగులకు పెద్దపీట వేసింది. 2018-19లో నాయీ బ్రాహ్మణులకు ఒక గ్రూపునకు రూ.15 లక్షలు కేటాయింది. ఇందులో సబ్సిడీ 7.50 లక్షలు ఆ ఏడాది జిల్లాకు ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించింది. రజకులకు 6 కోట్లు, వడెరలకు రూ.3.50 కోట్లు, వాల్మీకి 3.50 కోట్లు, విశ్వబ్రాహ్మణులకు 3.50 కోట్లు, శాలివాహనులకు 3.50 కోట్లు, సగర ఉప్పర వర్గాలకు రూ.3కోట్లు, మేదరలకు రూ.3కోట్లు, క్రిష్ణబలిజలకు 3.50 కోట్లు, దూదేకులకు రూ.2కోట్లు కేటాయించింది. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి 22,500 మందికి సబ్సిడీ రుణాలు ఇచ్చారు. ఇందులో ఇన్నోవా వాహనాలు కూడా ఉన్నాయి. మొట్టమొదటిసారిగా ట్రాన్స్‌జెండర్లకు కూడా రుణాలు ఇచ్చారు. అప్పట్లో రూ.1.50 కోట్లు వారికి కేటాయించారు. సంచార జాతుల వారికి గత ప్రభుత్వాల్లో ఎలాంటి పథకాలు ఉండేవి కావు. వారు ఒక చోట నివాసం ఉండరు. అందుకే వారికి రేషన్‌కార్డులు కానీ, బ్యాంకు ఖాతాలు కానీ ఉండవు. బ్యాంకులు కూడా ఇలాంటి వారికి రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపించవు. అయితే చంద్రబాబు తొలిసారిగా రూ.8 కోట్లను సంచార జాతులకు అందించారు. బద్వేలు నియోజకవర్గంలోనే వీరికి 1.24 కోట్లు కేటాయించారు. మైనార్టీలకు దుకాన్ మకాన్ ద్వారా రూ.50వేలు అందించారు. బీసీ మహిళలకు మూడునెలల పాటు శిక్షణ ఇచ్చి రూ.5వేలు విలువ చేసే కుట్టుమిషన్లు అందించారు. ఇలాంటి పథకాలు అప్పట్లో అందేవి. అయితే ఒక్కఛాన్స్ అంటూ జగన్ అలవి కాని హామీలు ఇచ్చారు. చంద్రబాబు కన్నా మెరుగైన పథకాలు ఉంటాయని భావించి గంపగుత్తగా జగన్‌కు ఓట్లు వేశారు. జగన్ సీఎం పీఠం ఎక్కాక నిరుద్యోగులకు సున్నం పెట్టారు.



న్యూ ఇయర్ జోష్

- సందడిగా మారిన మార్కెట్లు
- భారీగా కేకుల కొనుగోళ్లు





జనసంద్రంగా వైవీ స్ట్రీట్

కడప, డిసెంబరు 31: ఆంగ్ల సంవత్సరాదిని నూతనోత్సాహంతో జరుపుకోవడానికి ప్రజలు సన్నద్ధం కావడంతో ఆదివారం జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాల్లో సందడి నెలకొంది. కడప పట్టణంలో ఆదివారం సాయంత్రం బేకరీలు, రెడీమేడ్ బట్టలు, పూలు, పండ్లు కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున జనం రావడంతో దుకాణాలు కిటకిటలాడాయి. రోడన్నీ జన సమ్మర్థంతో నిండిపోయాయి. కొత్త ఏడాది సందర్భంగా పట్టణంలోని చర్చిలను సుందరంగా అలంకరించారు. నూతన ఆంగ్ల సంవత్సరాదికి స్వాగతం పలికేందుకు ఆదివారం అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాగా, కడప నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద ఆదివారం అర్ధరాత్రి యువత న్యూ ఇయర్ వేడకలను జరుపుకున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా డీఎస్పీ షరీఫ్ ఆద్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టడంతో యువత జోరుకు కొంత అడ్డుకట్ట వేశారు.

గ్యారంటీ లేని జీపీఎస్ మాకొద్దు

- ఓపీఎస్‌పై ఇచ్చిన హామీ నిలుపుకోవాలి
- మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

కడప (ఎడ్యుకేషన్), డిసెంబరు 31: అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేస్తామని చెప్పిన సీఎం జగన్‌రెడ్డి మాట తప్పి ఉద్యోగ ఉపాధ్యాయులను నిలువునా మోసం చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నా రు. ఆదివారం కడప నగరం టీటీడీ కల్యాణ మండపంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి అధ్యక్షతన ఎస్టీయూ వార్షిక కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సమయంలో ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు అడుగడుగునా అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ రద్దు చేసి వెంటనే ఓపీఎస్ అమలు చేస్తామని చెప్పిన మాటలు నీటమూటలయ్యాయన్నారు. 30 సంవత్సరాలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉండి సేవ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు పద వీ విరమణ తరువాత వారి జీవితాలకు భద్రత కలిగించే పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అ న్నారు. ఇప్పుడు మాత్రం ఆ రోజు అవగాహన లేక హామీ ఇచ్చామని చెబుతూ మాట మార్చి ప్రత్యామ్నాయంగా తలా తోకా లేని జీపీఎస్ అమలు చేస్తామని చెప్పి కేబినెట్‌లో అసెంబ్లీలో పెట్టి ఆమోదించడం తీవ్ర అన్యాయమన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో జీపీఎస్ అంగీకరించేది లేదన్నారు. ఎటువంటి హామీ ఇవ్వని మనకంటే చిన్న రాష్ట్రాలైన చత్తీస్‌గడ్, పం జాబ్, రాజస్తాన్, జార్ఖాం డ్. సిక్కిం, హిమాచల్ ప్రదేశ్‌లాంటి రాష్ట్రాలు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేస్తుంటే మన ప్రభుత్వం మాత్రం అది సాధ్యంకాదని చెప్పడం చూస్తుంటే ఉద్యోగల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందన్నా రు. ఇలా ప్రతి విషయంలో ఉద్యోగులను దగా చేయడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. బలవంతం గా అమలు చేయాలనుకున్న జీపీఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించమని... బలవంతం చేస్తే చలో విజయవాడలాంటి ఉద్యమాలు పునరావృతం అవుతుందని హెచ్చరించారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజులనాగేశ్వర రావు, రాష్ట్ర క్యార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం రాజు, గంటామోహన్, బాలగంగిరెడ్డి, గురుకుమార్, దాదాపీర్, పురుషోత్తం, ఇలియాస్‌బాషా, బాలరాజుతో పాటు వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

'వైసీపీని గద్దెదించి తీరుతాం'



సమావేశంలో మాట్లాడుతున్న మునయ్య

కడప (మారుతీనగర్), డిసెంబరు 31: పెన్షనర్ల బతుకులతో చెలగాటమాడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గద్దెదించడమే ధ్యేయంగా పెన్షనర్లను చైతన్యపరుస్తామని ఆంధ్ర పెన్షనర్ల పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. మునయ్య స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక నాగరాజుపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెలవారి పెన్షన్‌ను సకాలంలో ఇవ్వకుండా ఏ 15, 16, తేదీలలో భిక్షం వేసినట్లుగా ఇస్తూ తీవ్ర మనోవేదనకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెన్షనర్లను ఏకం చేసి రాజ్యాంగం కల్పించిన ఓటు అనే ఆయుధంతో పెన్షనర్లను చిన్నచూపు చూస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మట్టికరిపించడమే ధ్యేయంగా పెన్షనర్లను జాగృతం చేస్తామన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక: ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాసులు, కార్యదర్శిగా బి.సుభాన్, ట్రెజరర్‌గా పి.శంకరయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జయప్రకాష్, జాయింట్ సెక్రటరీగా సుబ్బరాయుడు, గౌరవాధ్యక్షుడిగా టి. నారాయణ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వివరించారు.

'యుద్ధభేరి మహాసభకు తరలిరండి'



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కడప (మారుతీనగర్), డిసెంబరు 31: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో ఈనెల 31న తలపెట్టిన యుద్ధభేరి మహాసభకు జిల్లాలోని మాదిగలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ (పేరుపోగు వర్గం) రాష్ట్ర అధికార ప్రతినిధి తప్పెట హరిబాబు, జిల్లా అధ్యక్షుడు తప్పెట శివ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు పిలుపు మేరకు తలపెట్టిన సభను జయప్రదం చేయాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మాదిగ, ఉపకులాలకు 21 అసెంబ్లీ, 4 పార్లమెంట్ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలుగురాష్ట్రాల కార్యదర్శి మునెయ్య, జిల్లా నాయకులు రాములయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ నాగార్జున, ప్రధానకార్యదర్శి భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ ఏర్పాటుకు శంకుస్థాపన



కాల్వకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి

చెన్నూరు, డిసెంబరు 31: చెన్నూరులో డ్రైనేజీ ఏర్పాటుకు రూ.45 లక్షలు మంజూరు కావడంతో ఆదివారం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి శంకుస్థాపన చేశారు. చెన్నూరు కొత్త రోడ్డు ప్రాంతంలో రాజుకాలనీ, సరస్వతీనగర్, లక్ష్మీనగర్, కొత్తగాంధీనగర్,ఎస్టీ కాలనీలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లోని దక్షిణ భాగంలో వ్యవసాయ పొలాలు ఉన్నాయి. వర్షాకాలం ఆ పొలాల పైనుంచి వచ్చే నీరంతా ఇళ్లల్లోకి వెళుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్ నిధులు మంజూరు చేయించారు. అలాగే గ్రామ మాజీ సర్పంచ్ పెడబల్లె నాగలక్షుమ్మ భర్త, గ్రామ పెద్ద జయభారత్‌రెడ్డి ఇందుకు తోడ్పడ్డారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జీఎస్ భాస్కర్‌రెడ్డి, గ్రామ పెద్దలు దిలీప్‌కుమార్‌రెడ్డి, చెన్నూరు, శివాలపల్లె, కొండపేట, రాచిన్నాయపల్లె, బలసింగాయపల్లె సర్పంచ్‌లు కల్యాణ్, సుదర్శన్‌రెడ్డి, తుంగా చంద్రయాదవ్, నారాయణరెడ్డి, రఘురామిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అల్లె శ్రీరామమూర్తి, ఎంపీటీసీలు నిరంజన్‌రెడ్డి, ఎరసాని మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఆడదాం జగన్.. కాస్కో జగన్..?'

కడప (నాగరాజుపేట), డిసెంబరు 31: అంగన్వాడీల డిమాండ్లు తీర్చాలని కోరుతూ చేస్తున్న సమ్మె ఆదివారానికి 20వ రోజుకు చేరింది. కబడ్డీ ఆడుతూ 'ఆడదాం జగన్.. కాస్కో జగన్' అంటూ అంగన్వాడీ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎంపీ అంజనాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు తీర్చాలని సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, దీప, పోలమ్మ తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్ధనగ్నంగా మోకాళ్లపై మున్సిపల్ వర్కర్ల నిరసన



జమ్మలమడుగు, డిసెంబరు 31: జమ్మలమడుగు పాత బస్టాండు మస్టర్‌పాయింట్ వద్ద మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఆదివారం 6వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా అర్ధనగ్నంగా మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్, సీఐటీయూ, సీపీఎం నాయకులు వినయ్‌కుమార్, యేసుదాసు, దాసరి విజయ్ పలికారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కమిటీ సభ్యులు నాగన్న, కోశాధికారి శివన్న, చెన్నయ్య గ్రేసమ్మ, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



బద్వేలులో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులు

బద్వేలు..: జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ పారిశుధ్య కార్మికుల సమ్మెలో భాగంగా కార్మికులు అర్ధనగ్నంగా ప్రదర్శన నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి బద్వేలు పట్టణం నాలుగు రోడ్ల కూడలి అంబేడ్కర్ సర్కిల్ మీదుగా ఈ ప్రదర్శన నిర్వహించారు. కార్మికుల ప్రదర్శనకు అంగన్వాడీ వర్కర్లు, ఏపీ దళిత చైతన్యఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సొద్దల పెంచలయ్య మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసుల , ఐద్వా మహిళా సంఘం కమిటీ సభ్యులు గౌతమి, నాగమ్మ, సుబ్బరాయుడు, రాజగోపాల్, దేవమ్మ, శ్రీనివాసులు, నాగేంద్రబాబు, సత్యరాజు, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ మండల పూజ మహోత్సవాలు



హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మంగారిమఠం, డిసెంబరు 31 : ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని కాలజ్ఞాన కర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధానంలో ఇటీవల కనుమ పోలేరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠమహోత్సవం చేపట్టారు. ఆదివారం 41 రోజులు పూర్తి కావడంతో పూర్వపు మఠాధిపతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో హోమాలు, కుంకుమార్చన, కలశస్థాపన, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామం చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకోవడానికి తండోపతండాలుగా తరలివచ్చారు. భక్తులకు ఆలయ సిబ్బంది నైవేద్యాన్ని అందించారు.

ఉద్యమాల ద్వారానే సమస్య పరిష్కారం

బద్వేలు, డిసెంబర్ 31: పోరాటాలు, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాధన విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం బద్వేలు పట్టణంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో యూటీఎఫ్ డైరీ, క్యాలండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓబుల్‌రెడ్డి, యూటీఎఫ్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జల్లా వారి వివాహ మహోత్సవం



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మెంటా సుబ్బరాయుడు, బీవీ సుమన్, డాక్టర్ ఆలీ తదితరులు

కడప (ఎర్రముక్కపల్లె), డిసెంబరు 31: కడప నగరం ముత్తరాసుపల్లెవాసి, ఆంజనేయ స్టీలు అధినేత జల్లా సుబ్రమణ్యం కుమారుడు సునీల్‌కుమార్ కడప నగరం బెస్తవీధి వాస్తవ్యులు తంజావూరు లక్ష్మీదేవి కుమార్తె మౌనికల వివాహం అప్సర సర్కిల్ శ్రీనివాస రెసిడెన్సీలో ఆదివారం ఉదయం 7.30కు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీనివాస రెసిడెన్సీ మేనేజింగ్ డైరెక్టరు బీవీ సుమన్, చైర్మన్ శ్రీనివాసులు ప్రముఖ రియల్టర్ మెంటా సుబ్బరాయుడు, డాక్టర్ అలీ, విశ్వప్రగతి చిట్‌ఫండ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు తుంగా రమణయ్య, టీడీపీ నేతలు బాలిశెట్టి హరిప్రసాద్, అలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, మజ్జారి జయరాం, సుబ్బారావు, కుప్పాల వెంకటసుబ్బయ్య, వైఎస్ ఆర్‌సీపీ కార్పొరేటర్లు శివకోటిరెడ్డి, భాస్కర్, రవి గ్రూప్ ఆఫ్ థియేటరు అధినేత దామోదర్‌రెడ్డి, రామ్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత ఎం.నరసింహులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వైభవంగా శ్రీరామస్పర్శ అక్షింతల పంపిణీ



ఆంజనేయపురంలో అక్షింతలతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చక్రాయపేట, డిసెంబరు 31: అయోధ్య శ్రీరామ స్పర్శ అక్షింతలను ఆదివారం పంపిణీ చేసినట్లు చక్రాయపేట మండల ప్రముఖ్ రాధాకృష్ణయ్య తెలిపారు. ఆదివారం ఆంజనేయపురంలోని కోదండరామ స్వామి దేవాలయంలో మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రముఖ్, సహాయ ప్రముఖ్‌లకు అందించి ర్యాలీ నిర్వహించారు. మండల సహ ప్రముఖ్‌లు రామాంజనేయ ప్రసాద్, గణేష్ రెడ్డి, జాగృతి యువజన సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్యం నుంచే మానసిక, శారీరక దృఢత్వం కలిగి ఉండాలి

చెన్నూరు, డిసెంబరు 31 : చిన్నతనం ఎంతో విలువైనదని, అదే సమయంలో మానసికంగా వారు పైకి ఎదిగేందుకు వారి పరిస్థితులు కూడా అనువుగా మలుచుకోవాలని పెద్దలు ప్రోత్సహించాలని ఆర్‌ఎస్‌ఎస్ చెన్నూరు ఖండ వాహ్ పసుపులేటి సుబ్రమణ్యం అన్నారు. ఆదివారం ఉదయం చిన్నారులకు దండ (కర్రసాము)పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు శారీరకంగా ఉండాలంటే ముందు మానసికంగా బాగుండాలన్నారు.

అన్నదానం పుణ్యకార్యం

కడప (కల్చరల్), డిసెంబరు 31: అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో పుణ్యకార్యమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గోవిందునాగరాజు పేర్కొన్నారు. నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని సీఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీఆర్ఐ సునీల్ జయంత్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రాజారెడ్డి వీధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కాలేటివాగు నిండేదెన్నటికో..?

- 44 చెరువులకు సాగునీరు అందేనా ?
- మూడు నెలలకు లక్ష్యం నెరవేరేనా..!
- ఆందోళనలో ప్రజలు

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 31: వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన 2019లో ఉమ్మడి కడప జిల్లా గండికోట ప్రాజెక్టు నుంచి కెనాల్ ఏర్పాటు చేసి 2 వేల క్యూసెక్కుల నీటిని చక్రాయపేట మండలం కాలేటివాగు ప్రాజెక్టుకు నింపేందుకు ప్రతిపాదనలు పంపారు. కానీ ఆ పనులు పూర్తయ్యేలా కనిపించడం లేదు. ఈ కాలేటివాగు ద్వారా 400 క్యూసెక్కుల నీటిని లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు మండలాలకు సాగు నీరు అందించాలనుకున్నారు. కానీ మరో 3 నెలల్లో ఎన్నికలు ఉన్నా ఇంత వరకు పూర్తి కాలేదు. ఈ మూడు నెలల్లో రూ.178 కోట్లతో ప్రాజెక్టు పనులు జరిగేనా ! అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




కాలేటివాగు నుంచి వచ్చే నీరు చేరుకొనే మొరుగుల చెరువు, కాలేటివాగు ప్రాజెక్టు నుంచి లక్కిరెడ్డిపల్లె వరకు వచ్చిన పైపులైను



కాలువలో వేసిన పైపు

ప్రస్తుతం చక్రాయపేట కాలేటివాగు ప్రాజెక్టు నుంచి పనులు ప్రారంభించి లక్కిరెడ్డిపల్లె వరకు పైపులైను పనులు జరిగాయి. అయితే లక్కిరెడిడిపల్లె, రామాపురం మండలాలకు కాలేటివాగు ప్రాజెక్టు నుంచి ఈ రెండు మండలాల్లోని 44 చెరువులకు సాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యం నెరవేరేది ఎన్నటికోనని ఈ రెండు మండలాల రైతులు ఎదురు చూస్తున్నారు. చక్రాయపేట మండలం నుంచి లక్కిరెడ్డిపల్లె మండలంలోని చంచర్లపల్లె మొరుగుల చెరువుకు 400 క్యూసెక్కుల నీరును పాశెం, చిన్నపోతుల ప్రాజెక్టుకు నింపి అందులో 300 క్యూసెక్కుల నీటిని మండలంలోని అన్ని చెరువులకు నీరు నింపి పెద్దచెరువుల నుంచి అలుగుల ద్వారా చిన్న చిన్న చెరువులు, కుంటలకు అలుగుల ద్వారా మండలంలో 44 చెరువులకు నీరును నింపాలి.

అయితే మండలంలో ఇంతవరకు కాలువ పనులు గానీ, పైపులైను పనులు ప్రారంభించలేదు. పనులకు మాత్రం ఓ ప్రైవేటు కంపెనీ టెండరు వేశారు. మండలంలో ఎక్కడి నుంచి ఎక్కడికి కాలువలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఇప్పటికి కనిపించలేదు. దీనికి తోడు 44 చెరువులకు గాను అందులో 20 చెరువులు పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయి. వాటిని మరమ్మతులు చేసి మొత్తం 44 చెరువులకు సాగునీరు అందించాలి. ఇదంతా ఎప్పటికి జరుగుతుందోనని రైతులు అనుకుంటున్నారు. అంతేకాకుండా రూ.178 కోట్లతో రెండు మండలాల్లో రైతుల వద్ద నుంచి భూములు కొనుగోలు చేయాలి.

ఇంత తతంగమున్నా మూడు నెలల్లో 44 చెరువులు మరమ్మతులు చేసి రైతుల వద్ద నుంచి భూములు కొనుగోలు చేసి, కాలువులు ఏర్పాటు చేసి నీరు అందించడం కలేనా అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ప్రభుత్వం మూడు నెలల్లో ఇన్ని కోట్ల రూపాయల పనులు చేసి ఈ రెండు మండలాలకు కాలేటివాగు నీరు అందిస్తారో.. లేదో వేచి చూడాలి.

ఫిబ్రవరి నాటికి నీరు అందిస్తాం

- సారథి, డీఈ, ఇరిగేషన్

లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాల్లో పనులు వేగవంతం చేసి ఫిబ్రవరి నాటికి కాలేటివాగు నీరు అందిస్తాం. త్వరలో నీరు అందించాలన్న లక్ష్యంతో పనులు చేపడుతున్నాం. దీనికి మైనర్ ఇరిగేషన్ వారి ఆధ్వర్యంలో పనులు వేగవంతం చేస్తాం.

న్యూఇయర్ కేకుల సందడి



కడప నగరంలో వివిధ రంగులు, ఆకృతుల్లో ఆకట్టుకుంటున్న కేకులు






ఎస్ఆర్‌పీలను నియమించాలి

కడప (ఎడ్యుకేషన్), డిసెంబరు 31 : విద్యార్థులు 25 మంది దాటిన ప్రతి పాఠశాలలో బోధనేతర కార్యక్రమాల నిర్వహణకు స్కూలు రీసోర్స్ పర్సన్లను నియమించాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర, జిల్లా నాయకులు సీవీ ప్రసాద్, చెంగల్‌రెడ్డి, ఆలీఖాన్, ఈశ్వర్ చంద్ర, వీరప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆన్‌లైన్‌లో హాజరు విద్యార్థుల గైర్హాజరుకు కారణాలు, మధ్యాహ్న భోజన పథకం, బాత్‌రూం నిర్వహణ పోటీలు అప్‌లోడు చేయు యాప్‌ల నిర్వహణ కోసం ఎస్ఆర్‌పీలను నియమించాలని కోరారు. బోధనకు కలిగే ఆటంకాలను ఎస్ఆర్‌పీల ద్వారా నివారించవచ్చన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండరు ఆవిష్కరణ



క్యాలెండరును ఆవిష్కరిస్తున్న ఎస్ఎస్‌ఏ పీఓ ప్రభాకర్‌రెడ్డి

కడప (ఎడ్యుకేషన్), డిసెంబరు 31 : కడప నగరం సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయంలో ఏపీటీఎఫ్ (1938) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండరును సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వీ.వీరాంజులరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రాళ్లపల్లి అబ్దుల్లా, నాయకులు బత్తల రాజు, నాగభూషణం, ఈశ్వర్‌రెడ్డి, రమేష్‌బాబు, ఖాసిం, వలి, శివరామక్రిష్ణరెడ్డి, నాగరాజు, సమ్మెటశశిధర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సంఘం ప్రమాణ స్వీకారం



నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 31 : బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఆదివారం సంఘం కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం అధ్యక్షుడు కంబగిరి రావు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యదర్శిగా చంద్రశేఖర్, ఉప కార్యదర్శి వెంకటరమణ, నరహరి, ఉపాధ్యక్షులు రంజన్ శర్మ, రామవర్జుల రామసుబ్రహ్మణ్యం, సత్యనారాయణ శర్మ, మధుసూదన్, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బ్రాహ్మణుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ ప్రముఖులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా అయోధ్య శ్రీరాముని అక్షింతల ఊరేగింపు



అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలను ఊరేగిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 31 : అయోధ్య నుంచి తెచ్చిన శ్రీరాముని అక్షింతలను రామ నామస్మరణల మధ్య ఘనంగా ఊరేగించారు. ఆదివారం ఉదయం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద నుండి వసంతపేట, గాంధీ రోడ్డు, టీబీ రోడ్డు, రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం సెంటర్ వరకు ఊరేగింపు నిర్వహించారు. సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలను, అయోధ్య నుండి తెచ్చిన అక్షింతలను ప్రత్యేక రథంపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ నాయకులు మాట్లాడుతూ అయోధ్యలో జనవరి 22న రామమందిర ప్రతిష్ట జరుగుతున్నందున అయోధ్య రామతీర్థ ట్రస్టు వారు హింధువులకు అక్కడ పూజించిన అక్షింతలను అందించడానికి సంకల్పించారని తెలిపారు. అక్షింతలను, శ్రీరాముని ఫొటోలను ప్రతి ఒక్క హిందూ కుటుంబానికి అందజేయనున్నట్లు తెలిపారు.

బుడ్డా వెంగళరెడ్డి విగ్రహ ప్రతిష్ఠకు కృషి చేద్దాం

● వర్ధంతి సభలో వక్తలు

కడప (మారుతీనగర్), డిసెంబరు 31: రేనాటి చంద్రుడు, అభినవ దానకర్ణుడిగా పేరుగాంచిన బుడ్డా వెంగళరెడ్డి విగ్రహాన్ని కడప నగరంలో ప్రతిష్ఠించేందుకు కృషి చేద్దామని పలువురు వక్తలు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఆయన 123వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన్‌రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలువురు వక్తలు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కష్టకాలంలో ఆదుకునే మానవత్వానికి నిదర్శనమైన కీర్తికి శాశ్వతం కల్పిద్దామన్నారు. 19వ శతాబ్దంలో తమ ప్రాంతంలో కరువు కరాళనృత్యం చేస్తున్నప్పుడు మూడు నెలలపాటు మూడు పూటలా వారి ఆకలి తీర్చిన బుడ్డా వెంగళరెడ్డి దాతృత్వం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన విగ్రహాన్ని నగరంలో ప్రతిష్ఠించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కపూట కన్న తల్లిదండ్రులకు అన్నం పెట్టడమే బరువుగా భావిస్తున్న ప్రస్తుత కాలంలో మహాదాత బుడ్డా వెంగళరెడ్డి దాతృత్వం స్ఫూర్తిని ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా మానవతా విలువలను ప్రతిష్ఠించినట్లు అవుతుందన్నారు. అందుకు ఉమ్మడిగా ఒత్తిడి చేస్తే ఫలితం తప్పక ఉంటుందన్నారు. చివరగా బుడ్డా వెంగళరెడ్డిపై అజీజ్, పాత్రికేయులు ఫణి రచించిన పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ హరీంద్రనాథ్, వైపీయూ పాలక మండలి సభ్యులు మూల మల్లికార్జునరెడ్డి, ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, అధికార భాషా సంఘం సభ్యులు తవ్వా వెంకటయ్య, మహాజనరాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సంగటి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలు రక్షించండి



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి

ఎర్రగుంట్ల డిసెంబరు31: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు అర్హులైన వారందరూ రక్తదానం చేయాలని రెస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం ఉదయం ఎర్రగుంట్లలో జరిగిన మానవతా మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పది అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం చేసుకోనున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునేదుకు మానవతా సంస్థలకు చెందిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవానంద్ మాట్లాడుతూ మానవతా సేవలు రోజు రోజుకు విస్తరిస్తున్నాయని అవసరమైన అర్హులైన పేదలను ఆదుకునేందుకు ఇప్పుడు సంస్థ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ రఘురాంరెడ్డి, అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి గంగాధర్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు సి.సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు రంగయ్య,ఓబయ్య పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో హాకీ టోర్నమెంట్ ప్రారంభం



హాకీ టోర్నమెంట్లు ప్రారంభిస్తున్న దృశ్యం

ఎర్రగుంట్ల డిసెంబరు31:ఎర్రగుంట్ల నగర పంచాయతీలోని బాలల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో హాకీ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైంది. మండల వ్యాప్తంగా హాకీ క్రీడాకారులు టోర్నమెంట్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు షఫీ తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి మొమెంటోతో పాటు బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మొత్తం నాలుగు చెట్లు టోర్నమెంట్లో లీగ్ పద్ధతిలో పాల్గొనున్నట్లు తెలిపారు.







అర్ధనగ్నంగా మోకాళ్లపై మున్సిపల్ వర్కర్ల నిరసన

జమ్మలమడుగు, డిసెంబరు 31: జమ్మలమడుగు పాత బస్టాండు మస్టర్‌పాయింట్ వద్ద మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు ఆదివారం 6వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా అర్ధనగ్నంగా మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్, సీఐటీయూ, సీపీఎం నాయకులు వినయ్‌కుమార్, యేసుదాసు, దాసరి విజయ్ పలికారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కమిటీ సభ్యులు నాగన్న, కోశాధికారి శివన్న, చెన్నయ్య, గ్రేసమ్మ, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు..: జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ పారిశుధ్య కార్మికుల సమ్మెలో భాగంగా కార్మికులు అర్ధనగ్నంగా ప్రదర్శన నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి బద్వేలు పట్టణం నాలుగు రోడ్ల కూడలి అంబేడ్కర్ సర్కిల్ మీదుగా ఈ ప్రదర్శన నిర్వహించారు. కార్మికుల ప్రదర్శనకు అంగన్వాడీ వర్కర్లు, ఏపీ దళిత చైతన్యపోరం రాష్ట్ర అధ్యక్షుడు సొద్దల పెంచలయ్య మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసుల , ఐద్వా మహిళా సంఘం కమిటీ సభ్యులు గౌతమి, నాగమ్మ, సుబ్బరాయుడు, రాజగోపాల్, దేవమ్మ, శ్రీనివాసులు, నాగేంద్రబాబు, సత్యరాజు, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ మండల పూజ మహోత్సవాలు

బ్రహ్మంగారిమఠం, డిసెంబరు 31 : ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని కాలజ్ఞాన కర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధానంలో ఇటీవల కనుమ పోలేరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టమహోత్సవం చేపట్టారు. ఆదివారం 41 రోజులు పూర్తి కావడంతో పూర్వపు మఠాధిపతి కుటుంబ సభ్యు ల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో హోమాలు, కుంకుమార్చన, కలశస్థాపన, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామం చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకోవడానికి తండోపతండాలుగా తరలి వచ్చారు. భక్తులకు ఆలయ సిబ్బంది నైవేద్యాన్ని అందించారు.

ఉద్యమాల ద్వారానే సమస్య పరిష్కారం

బద్వేలు, డిసెంబర్ 31: పోరాటాలు, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాధన విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం బద్వేలు పట్టణంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో యూటీఎఫ్ డైరీ, క్యాలండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓబులరెడ్డి, యూటీఎఫ్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సంఘం ప్రమాణ స్వీకారం

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 31 : బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఆదివారం సంఘం కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం అధ్యక్షుడు కంబగిరి రావు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యదర్శిగా చంద్రశేఖర్, ఉప కార్యదర్శి వెంకటరమణ, నరహరి, ఉపాధ్యక్షులు రంజన్ శర్మ, రామవర్జుల రామసుబ్రహ్మణ్యం, సత్యనారాయణ శర్మ, మధుసూదన్, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ ప్రముఖులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


































పలువురు టీడీపీలో చేరిక



8వ వార్డులో టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన దృశ్యం

జమ్మలమడుగు, డిసెంబరు 31: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో బీసీ కాలనీలో ఆదివారం 70 కుటుంబాల వారు భూపేశ్‌రెడ్డి సమక్షంలో చేరారు. చేరిన వారిలో అబ్దుల్‌ఖాదర్, అల్లాబకష్, దాదాపీర్, బాషామోదీన్, సత్తార్, ఫక్రుద్దీన, అబ్దుల్ షుకూర్, అమీనుద్దీన్, మస్తాన్‌వలి, గైబూ, ఇమామ్ హుస్సేన్, షేక్షావలి, షరీఫ్, ఇమామ్‌బాష, రజాక్, ఖాజావలి, అబ్దుల్‌రజాక్, బూషి, సలీం, విజయ్, ప్రకాష్, గురప్ప, చౌడయ్య, రంజిత్, యశ్వంత్, మోహన్, రాజు, అభిషేక్, సురేంద్ర, చరణ్‌లతో పాటు 70 మంది చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

'అబద్ధపు హామీల జగన్'

ముద్దనూరు డిసెంబరు31:అబద్ధపు హామీలతో జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చారని జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధి తిమ్మాపురం గ్రామంలో ఆదివారం బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, జంబాపురం రమణారెడ్డి, శివరామిరెడ్డి, వేల్పుచర్ల రామాంజనేయరెడ్డి,వీరప్రసాద్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, వీరారెడ్డి, హృషీకేశవ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సాంబశివారెడ్డి, కళాయిరెడ్డి, అశోక్, రమణారెడ్డి, భూషణం, విక్రమ్, నాగేష్, నాగమునిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నడిపివీరారెడ్డి, సుబ్బిరెడ్డి, మునిరెడ్డి, మల్లికార్జున రెడ్డి,కేశవరెడ్డి, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

బద్వేలు, డిసెంబరు 31ః కొత్తగా వచ్చే 2024 సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ , టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023వ సంవత్సరానికి వీడ్కోలు పలికి మనమంతా కలిసికట్టుగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని వారు పేర్కొన్నారు.

ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 31 : ఎస్‌ఎఫ్‌ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం నడింపల్లె వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మాజీ సభ్యుడు డేవిడ్ రాజ్ ఎస్‌ఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో ఓబులేసు, మహేష్, శ్రీను పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలు రక్షించండి

ఎర్రగుంట్ల డిసెంబరు31: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు అర్హులైన వారందరూ రక్తదానం చేయాలని రెస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం ఉదయం ఎర్రగుంట్లలో జరిగిన మానవతా మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవానంద్ , చైర్మెన్ రఘురాంరెడ్డి, అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి గంగాధర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు సి.సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు రంగయ్య,ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయోధ్య శ్రీరాముని అక్షింతల ఊరేగింపు



అక్షింతలను ఊరేగిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 31 : అయోధ్య నుంచి తెచ్చిన శ్రీరాముని అక్షింతలను రామ నామస్మరణ మధ్య ఘనంగా ఊరేగించారు. ఆదివారం ఉదయం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద నుంచి వసంతపేట, గాంధీ రోడ్డు, టీబీ రోడ్డు, రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం సెంటర్ వరకు ఊరేగింపు నిర్వహించారు. సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలను, అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలను ప్రత్యేక రథంపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ నాయకులు మాట్లాడుతూ అయోధ్యలో జనవరి 22న రామమందిర ప్రతిష్ఠ జరుగుతున్నందున అయోధ్య రామతీర్థ ట్రస్టు వారు హిందువులకు అక్కడ పూజించిన అక్షింతలను అందించడానికి సంకల్పించారని తెలిపారు. అక్షింతలను, శ్రీరాముని ఫొటోలను ప్రతి ఒక్క హిందూ కుటుంబానికి అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, బీజేపీ నాయకులు, వివిధ ఆలయాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

పోరుమామిళ్ల, డిసెంబరు 31 :నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నూతనసంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జ.రగకుండా ప్రశాంత వాతావరణం మధ్యవేడుకలు నిర్వహించుకోవాలన్నారు. బహిరంగప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా కేక్‌లు కటింగ్ చేసే వారిపై చర్యలు తప్పవన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు.

భగవద్గీత ప్రచారం

పోరుమామిళ్ల, డిసెంబరు 31 : త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంథాలను ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞానవేదిక గిద్దలూరు కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. ఆదివారం పోరుమామిళ్లలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వెళ్లే రహదారితో పాటు మరికొన్ని వీధుల్లో గ్రంథాలు ప్రచారం చేశారు. కార్యక్రమంలో గిద్దలూరు కమిటీ సభ్యులు వెంకటేశ్, శివ, సుభాషిణి, లక్ష్మీదేవి, వెంకటేశ్ శేఖర్, పుల్లమ్మ, లీలానారాయణ, చంద్రశేఖర్, సుబ్బమ్మ, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

స్కూటరిస్టుకు తీవ్ర గాయాలు

జమ్మలమడుగు, డిసెంబరు 31: జమ్మలమడుగు మండలంలోని గండికోట గ్రామానికి దగ్గరలో ఆదివారం సాయంత్రం స్కూటరిస్టు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గండికోటవైపు నుంచి జమ్మలమడుగువైపు ద్విచక్ర వాహనంలో శివయ్య అనే యువకుడు బయల్దేరాడు. దారిలో అడ్డంగా వచ్చిన ఆవును ఢీకొని ఘటనా స్థలంలోనే తీవ్రంగా గాయపడ్డాడని, ఆదారిన వెళ్లే పర్యాటకులు తెలిపారు. స్థానికులు జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. గాయపడిన యువకుడు గండికోట గ్రామ శివార్లలో ఓ తోటలో కూలిగా పనిచేస్తున్నట్లు ఆ గ్రామస్థులు తెలిపారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవు: ఎస్‌ఐ

చెన్నూరు, డిసెంబరు 31 : కొత్త సంవత్సరమని ఎవరైనా మద్యం తాగి అల్లర్లకు పాల్పడినా, రోడ్లపై గొడవ చేసినా, ట్రిపుల్ రైడింగ్ చేసినా చర్యలు తప్పవని ఎస్‌ఐ చిన్న పెద్దయ్య హెచ్చరించారు. చెన్నూరు కొత్తరోడ్డు ప్రాంతంలో అటు పాతబస్టాండు ప్రాంతంలో తిరుగుతూ యువకులను హెచ్చరించారు.

గండికోటలో పర్యాటకుల సందడి



గండికోట ఎంట్రెన్స్‌లో పర్యాటకుల వాహనాలు

జమ్మలమడుగు, డిసెంబరు 31: జమ్మలమడుగు మండలంలోని పర్యాటక ప్రాంతమైన గండికోటలో 2023 డిసెంబరు 31వ తేదీ చివరి సంవత్సరం రోజున పలు ప్రాంతాల నుంచి పర్యాటకుల సందడి నెలకొంది. ప్రతి వారం శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజులపాటు పర్యాటకులు వివిధ వాహనాల్లో భారీగా తరలి వస్తుంటారు. సంవత్సరం చివరి రోజున సుమారు వంద వాహనాలకుపైగా చేరుకున్నాయి. గండికోట జుమ్మా మసీదు వద్దకు గతంలో వాహనాలు వెళ్లేవి. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా ప్రధాన ద్వారానికి ముందుగానే దర్గా వద్ద గేటు ఏర్పాటు చేశారు. దీంతో కోట ముందు భాగంలో ప్రధాన రోడ్డు పక్కన, లార్జీల వద్ద టూరిజం టెంట్లకు దగ్గరలో గండికోట కొట్టాలుపల్లె దారిలో పర్యాటకులు వాహనాలను నిలుపుకున్నారు. మద్యం ధరలు రెట్టింపుగా విక్రయిస్తున్నారని కొందరు తెలిపారు.

3 నుంచి ఈశ్వరీదేవి ఆరాధన గురుపూజా మహోత్సవాలు

బ్రహ్మంగారిమఠం, డిసెంబరు 31 : జగన్మాత ఈశ్వరీదేవి మహాదేవి ఆరాధన గురుపూజా మహోత్సవాలు జనవరి 3 నుంచి 8 వరకు అత్యంత వైభవంగా మఠాధిపతులు వీరకుమారస్వామి అధ్యక్షతనలో ఆలయం కార్యనిర్వాహక అధికారి బీవీ జగన్‌మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఈవో జగన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 5న మార్గశిర బహుళ నవమి శుక్రవారం పరమేశ్వరి స్వరూపిణి ఈశ్వరి మహాదేవి సజీవ సమాధి నిష్ఠ వహించిన పవిత్ర సుదినం కావడంతో ఆ రోజు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 3న కలశోత్సవం, 4న అశ్వవాహనోత్సవం, 6న గుడి ఉత్సవం, పుష్పరథోత్సవం, 7న పూర్వపు మఠాధిపతులు వీరబ్రహ్మయ్యచారి స్వాములవారి ఆరాధన, జనవరి 8న మహా ప్రసాదం భక్తులకు అందించడం జరుగుతుందని ఈవో జగన్ తెలిపారు. కార్యక్రమాలన్నింటికీ భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈవో తెలిపారు.